





ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
3-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 09
సంచిక: 205

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# పార్లమెంట్ సాక్షిగా అబద్దాలు



## ఏడు మండలాల అప్పగింత బిజెపి పుణ్యమే

## వికృతత్వాన్ని బయటపెట్టుకున్న కిషన్ రెడ్డి

## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయక వెన్నుచూపి పారిపోయిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డారని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. రాజ్యసభలో కిషన్ రెడ్డి పచ్చి అబద్దాలతో, చరిత్ర వక్రీకరణలతో తన లోపలి వికృతత్వాన్ని బయట పెట్టుకున్నారని ఆరోపించారు. ఏడు మండలాలను ఏపీకి అప్పగించాలనేది విభజన చట్టంలో

2లో

# మాజీ సర్పంచుల బిల్లులేవీ?

- మ్యాచింగ్ గ్రాంట్స్ కు మొండిచేయి
- కేంద్రం ఇస్తున్నా జమ చేయని రాష్ట్రం
- స్థానిక సంస్థలకు 3 వేల కోట్ల బకాయిలు
- సకాలంలో నిధులు రాక.. కుంటుపడిన అభివృద్ధి





గ్రామ స్వరాజ్యం గురించి గొప్పలు చెప్పే ప్రభుత్వాలు.. ఆచరణలో మాత్రం దారుణంగా విఫలమవుతున్నాయి. కేంద్రం నుంచి ఆర్థిక సంఘం నిధులు వస్తున్నా, వాటికి సమానంగా రాష్ట్రం తన వాటా కింద ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాం ట్స్ జమచేయడంలేదు. ఫలితంగా పల్లెల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంటోంది. ఇటీవలే రూ.650 కోట్లకు పైగా నిధులు కేంద్రం నుంచి తెలంగాణకు రాగా.. రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ జమ చేయకపోవడంతో ఇప్పటిదాకా చేసిన పనులకు బిల్లులు రాక మాజీ సర్పంచులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**హైదరాబాద్, ప్రభాత సూర్య**

కేంద్రం నుంచి ఆర్థిక సంఘం ద్వారా అన్ని రాష్ట్రాల స్థానిక సంస్థలకు నిధులు వస్తుంటాయన్న విషయం తెలిసిందే. అలా వచ్చిన నిధుల్లో 85శాతం పంచాయతీలకు, 10శాతం మండల పరిషత్‌లకు, 5శాతం నిధులు జిల్లా పరిషత్తులకు వెచ్చిస్తుంటారు. కేంద్రం ఇచ్చే నిధులకు సరిసమానంగా రాష్ట్ర ప్రభుత్వాలు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మ్యా చింగ్ గ్రాంట్స్ ఇవ్వాల్సి ఉంటుంది. 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు దాదాపు అన్ని స్థానిక సంస్థల పాలకవర్గాలు ఉన్నందున నిధులు విడుదల ప్రక్రియకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తలేదు. 2023 ఫిబ్రవరి

- మిగతా 2వ పేజీలో

# రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు

## సభల్లో సిఎం రేవంత్ సందేశం విడుదల



**హైదరాబాద్, ప్రభాత సూర్య :** ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా రాష్ట్రమంతటా గ్రామ సభలు జరుగుతున్నాయి . సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సందేశం అందించారు. గ్రామ సభల్లో అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపిస్తారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు

- మిగతా 2వ పేజీలో

# కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ



## కెసిఆర్ ఇష్టానుసారం కాళేశ్వరం నిర్మాణం

- ఎటిఎంలా ప్రాజెక్టు వాడుకున్న కెసిఆర్
- ఐదు మండలాలపై ఆనాడు నోరు మెదపని కెసిఆర్
- అవినీతిపై కెసిఆర్‌ను జైలుకు పంపుతామన్న కాంగ్రెస్
- రాజ్యసభలో సురేశ్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** రాజ్యసభలో అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాలేశ్వరం ప్రాజెక్ట్ కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందన్నారు. కాలేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగాయన్నారు. కాలేశ్వరం వల్ల ఉగయోగం లేదని నివేదికలు చెప్పాయని తెలిపారు. కాళేశ్వరం ప్రజల డబ్బుతో కట్టారా? లేక కేసీఆర్ సొంత డబ్బుతో కట్టారా అంటూ ప్రశ్నించారు. రూ.లక్ష కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు.

2లో



# అమరావతికి ఆమోదముద్ర

## రాజ్యసభలోనూ ఏకగ్రీవం

- బిల్లును రాష్ట్రపతికి పంపనున్న కేంద్రం
- రాష్ట్రపతి సంతకంతో గెజిట్ విడుదల
- అమరావతికి చట్టబద్ధత దక్కడం అభినందనీయం
- ఈ విజయం రాజధాని రైతులదే అన్న చంద్రబాబు
- ఎక్స్ వేదికగా స్పందించిన సిఎం

- మిగతా 2వ పేజీలో

# చికెన్ షాపులకు 40 మార్జిన్ ఇస్తున్నాం

## కొందరు కావాలనే తప్పుదోవ పట్టిస్తున్నారు

## బ్రాయిలర్ ఇంటిగ్రేషన్ కో ఆర్డనేషన్ కమిటీ వెల్లడి

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** చికెన్ రేటు మార్జిన్ విషయంలో చికెన్ రిటైల్ షాపు వ్యాపారులు పొంతన లేకుండా వ్యవహరిస్తున్నారని బ్రాయిలర్ ఇంటిగ్రేషన్ కో ఆర్డనేషన్ కమిటీ తెలిపింది.

# పర్సెంటేజీల ప్రకారమే సినిమాల ప్రదర్శన

## నేటి నుంచే ఈ విధానం అమలు

## 23 సింగల్ స్క్రీన్ థియేటర్ యాజమాన్యాల ప్రకటన



**హైదరాబాద్, ప్రభాత సూర్య** :తెలంగాణ ఎగ్జిబిటర్లు కీలక నిర్ణయం తీసుకున్నారు. మల్టీప్లెక్స్ తరహాలో పర్సంటేజీ విధానంలోనే సినిమాలను

23లో

# లక్ష్యాలు పూర్తి కావొస్తున్నాయి

## మరో మూడు వారాల్లో ఇరాన్‌పై భీకర దాడులు

- మా దళాలు పని పూర్తిచేస్తాయి
- ఇరాన్‌ను రాతియుగంలోకి తిరిగి తీసుకెళ్తాం
- జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో డొనాల్డ్ ట్రంప్ స్పష్టీకరణ



వాషింగ్టన్: ఇరాన్‌లో కీలక వ్యూహాత్మక లక్ష్యాలు పూర్తి కావొస్తున్నాయని, తమ సైనిక దళాలు త్వరలోనే అక్కడ పని

# చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

## అయిన వారి కోసం..కార్మికుల పొట్ట కొడతారా?

## కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కవిత



## చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల పొట్టకొడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. చేనేత కార్మికులకు ఇచ్చిన విద్యార్థుల యూనిఫాంల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేయడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాల్సిన వారికి మేలు చేసేందుకే కార్మికులకు అన్యాయం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఏటా సుమారు రూ.105 కోట్ల యూనిఫాంల ఆర్డర్ ఇచ్చేవారని.. ఇప్పుడు దాని రద్దుతో వేలాది మందికి ఉపాధి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతల ఉపాధి సంక్షోభంలో పడిందని కవిత ధ్వజమెత్తారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాలపై తీవ్ర ప్రభావం చూపనుందని.. కార్మికులు వీధిన పడే దుస్థితి వచ్చిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ శాఖలకు చెందిన దుప్పట్లు, దుస్తులకు సంబంధించి రూ.200 కోట్ల ఆర్డర్లను కూడా తెలంగాణ చేనేతలకు ఇవ్వలేదని ఆరోపణలు గుప్పించారు. ÷స్కోకు ఆర్డర్లు ఇవ్వకుండా సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు.

## మాజీ సర్పంచుల బిల్లులేవీ?

ఒకటి నుంచి పంచాయతీల్లో పాలకవర్గాల గడువు ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన మొదలైంది. గడువులోగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోతే రావాల్సిన నిధులు కూడా మురిగిపోయే పరిస్థితి తలెత్తింది.

ఇటీవల పంచాయతీ ఎన్నికలు జరిగేదాకా నిధుల విడుదలపై అదే ప్రతిష్ఠంభన నెలకొన్నది.

**మ్యాచింగ్ గ్రాంట్స్ ఎకడ?**

15వ ఆర్థిక సంఘం నుంచి 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాల కు సంబంధించి తెలంగాణకు మొత్తం సుమారు రూ.3వేల కోట్ల వరకు రావాల్సి ఉం ది. రాష్ట్రంలో జిల్లా, మండ ల పరిషత్‌లకు ఇంకా ఎన్నికలు నిర్వహించకపోవడంతో రూ.450 కోట్లు కోత పడుతున్నాయి. అవి మినహా రావాల్సిన నిక ర నిధులు రూ.2,550 కోట్ల వరకు ఉంటాయి. రాష్ట్ర వాటా కింద ప్రభుత్వం సుమారు రూ.3 వేల కోట్ల వరకు మ్యాచింగ్ గ్రాంట్‌గా ఇవ్వాల్సి ఉన్నది. కానీ, గడిచిన రెండేండ్లలో కేవలం వేతనాల కోసం ఒకసారి రూ.613 కోట్లు, మరోసారి రూ.411 కోట్లు మాత్రమే మంజూరు చేసినట్టు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. మిగిలిన నిధుల ఊసేలేదు. 2025-26 సంబంధిం చి 15వ ఆర్థిక సంఘం నుంచి మంగళవారం టైడ్ గ్రాంట్స్ రూ.371.91కోట్లు, అన్‌టైడ్ గ్రాంట్స్ రూ.247.94 కోట్లు కలిపి మొత్తం రూ. 619.85కోట్లు వచ్చాయి. ఇంకా రెండో విడు త కింద మరో రూ.620 కోట్ల వరకు రావాల్సి ఉన్నది. రాష్ట్రం తన వాటా నిధులను సకాలం లో విడుదల చేస్తేనే స్థానిక సంస్థల కష్టాలు తీరుతాయి. అంతేగాక వేల సంఖ్యలో ఉన్న మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుల బకాయిలు కూడా తీరుతాయి. వాటితోపాటు కార్యదర్శులు పంచాయతీల నిర్వహణకు ఖర్చుచేసిన బిల్లులు రూ.90కోట్ల బకాయిలు చెల్లించవచ్చు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన సర్పంచుల చేతుల్లో గ్రామాల అభివృద్ధి కోసం నిధులు ఉంటాయి. ఈ నేపథ్యంలో కేంద్రం నిధులు విడుదల చేస్తున్నా, రాష్ట్రం మాత్రం తన వాటా నిధులను తొక్కిపెట్టడంపై గ్రామాల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతున్నది.

## అమరావతికి ఆమోదముద్ర

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ అమరావతి బిల్లుకు ఉభయ సభలు ఏకగ్రీవ ఆమోదం తెలిపాయి. అనంతరం ఈ బిల్లును కేంద్రం.. రాష్ట్రపతికి పంపనుంది. ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేసిన తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదలకానుంది. దీంతో ఏపీ ఏకైక రాజధానిగా అమరావతి అమల్లోకి రానుంది. ఈ బిల్లు రాజ్యసభలో గురువారం ఆమోదం పొందడంతో.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజ్యసభ చైర్మన్ సి.పి.రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మొత్తంగా ఎపి రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. 'ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్ట సవరణ బిల్లు'కు రాజ్యసభ ఆమోదం తెలిపింది. మూజువాణి ఓటుతో ఈ బిల్లు ఆమోదం పొందగా, ఇప్పటికే లోక్‌సభలోనూ ఈ బిల్లుకు ఆమోదం లభించిన విషయం తెలిసిందే. దీంతో పార్లమెంట్ ఉభయసభల ఆమోదం పొందిన ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదానికి పంపబడనుంది. రాష్ట్రపతి సంతకం అనంతరం అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అధికారికంగా చట్టబద్ధత పొందనుంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ముఖ్యంగా రాజధాని విషయంలో ఉన్న అనిశ్చితి తొలగిపోవడం పట్ల ప్రజల్లో ఆనందం



వ్యక్తమవుతోంది. రాజ్యసభలో ఈ బిల్లుపై జరిగిన చర్చ అనంతరం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ సమాధానం ఇచ్చారు. ఏపీ రాజధాని అంశంపై ఉన్న అస్పష్టత పూర్తిగా తొలగిపోయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధప్రదేశ్ ప్రజలకు శు భాభినందనలు తెలిపారు. ఇక, రాజ్యసభ విజిటర్స్ గ్యాలరీలో ఈ చర్చను వీక్షించిన ఏపీ మంత్రి నారా లోకేష్, ఇతర ఎంపీలు బిల్లు ఆమోదం పొందిన వెంటనే ఆనందాన్ని పంచుకున్నారు. 'జై అమరావతి' నినాదాలతో ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడిని కౌగిలించుకుని, బిల్లు పై ఆయన చక్కగా మాట్లాడారని అభినందించారు. మొత్తంగా, అమరావతి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ, రాజ్యసభలు ఏకగ్రీవంగా ఆమోదించడం రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపనుంది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుకు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, టీఎంసీ, ఆప్, బీజేడీ, ఆర్జేడీ, బీఆర్ఎస్, జేడీ(యూ), శివసేన మద్దతు ఇచ్చాయి. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధతపై జరిగిన చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. 17 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. అయితే రాజ్యసభలో సైతం ఈ బిల్లును వైసీపీ వ్యతిరేకించింది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. అలాగే బుధవారం లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ జరిగింది. ఈ చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. ఇక ఇటీవల ఏపీ అసెంబ్లీలో 11 గంటల 11 నిమిషాలకు ఈ బిల్లును ప్రభుత్వం పెట్టిన సంగతి తెలిసిందే. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడంతో కూటమిలోని పార్టీల ఎంపీలకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పలు పార్టీల నాయకులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను స్వయంగా కలిసి మంత్రి నారా లోకేశ్‌తోపాటు కూటమి ఎంపీలు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి బిల్లు ఉభయసభల్లో ఆమోదం పొందడంతో రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లు పాస్ కావడంతో రాజధాని అమరావతిలో సంబరాలు మిన్నంటాయి. మోకాళ్ళపై నిలబడి పార్లమెంటులో ఈ బిల్లుకు మద్దతిచ్చిన పార్టీలకు వారు ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు

స్వీకరించి రెండు సంవత్సరాల మూడునెలలు పూర్తయ్యింది. ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ, గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ... సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా మన ప్రభుత్వం పని చేస్తోంది. మేం పాలకులం కాదు... సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నాం. ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటున్నాం. ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో వరుస విజయాలతో ప్రజా పాలనకు మీ ఆమోదం, మద్ధతు ప్రకటించారు. మీరు ఇచ్చిన ఈ ఫలితాలు మా బాధ్యతను మరింత పెంచాయి. ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలపై కాదు... ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నది మా సంకల్పం. ఆ ఉద్దేశంతోనే 'ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక' పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించాం. మార్చి 6 నుండి 99 రోజుల పాటు, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగాలి. ఊరు వాడ సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రతి అధికారి పని చేయాలి. వేగంగా ఫైళ్ల క్లియరెన్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలి. మహాలక్ష్మి... ఉచిత బస్సుసౌకర్యం, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులకు చేరేలా ఈ కార్యక్రమం జరగాలి. తెలంగాణ రైజింగ్ 2047' విజన్ తో ఆర్థికంగానే కాక, అన్నీ రంగాల్లో తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలపాలన్నది మన సంకల్పం. ఈ సంకల్పంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి. క్యూర్,ప్యూర్, రేర్‌గా రాష్ట్రాన్ని వర్గీకరించుకున్నాం. వాటి పరిధిలో సేవా, తయారీ, వ్యవసాయ రంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా మనం ఎదగాలి. 99 రోజుల కార్యాచరణ ఒక సాధారణ కార్యక్రమం కాదు.. ఒక దీక్ష. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఒక్కటై... దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా ఎదగాలి. ఇదే నా కల. ఆ కలను సాకారం చేయడంలో ప్రతి తెలంగాణ బిడ్డ భాగస్వామి కావాలి.

## లక్ష్యాలు పూర్తి కావొస్తున్నాయి

పూర్తి చేస్తాయని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తేల్చిచెప్పారు. ఇరాన్‌పై జరుగుతున్న యుద్ధాన్ని గట్టిగా సమర్థించారు. ట్రంప్ బుధవారం రాత్రి జాతినుద్దేశించి దాదాపు 20 నిమిషాలపాటు ప్రసంగించారు. పశ్చిమాసియాలో కల్లోలం మొదలైన తర్వాత ఆయన ప్రైమ్--టైమ్ ప్రసంగం చేయడం ఇదే మొదటిసారి. అమెరికా సైన్యం ఇప్పటికే ఎన్నో ఆపరేషన్లను విజయవంతంగా పూర్తిచేసిందని అన్నారు. తమ లక్ష్యాలన్నీ ఇప్పటివరకు నెరవేరాయని, కొన్నిసార్లు లక్ష్యం కంటే ఎక్కువే సాధించామని చెప్పారు. స్వల్పకాలంలో ఇరాన్ వరుస దాడులను ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. రాబోయే రెండు మూడు వారాల్లో ఇరాన్‌పై భీకర స్థాయిలో దాడులకు దిగబోతున్నామని హెచ్చరించారు. రెండు వారాల్లో యుద్ధం ముగిసిపోవచ్చని సంకేతాలిచ్చారు. శత్రువును ఈసారి గట్టిగా దెబ్బ కొడతామన్నారు. వారిని(ఇరాన్) రాతియుగంలోకి తిరిగి తీసుకెళ్తామని, ఎందుకంటే వారు ఆ యుగానికి చెందినవారేనని వ్యాఖ్యానించారు. ఇరాన్‌పై యుద్ధంలో తమ జవాన్లు సైతం మరణిస్తున్నారని ట్రంప్ గుర్తుచేశారు అయినప్పటికీ వెనక్కి తగ్గబోమని, చేయాల్సిన పనిని చాలా వేగంగా, కచ్చితంగా పూర్తి చేస్తామన్నారు. లక్ష్యానికి చాలా చేరువలోకి వచ్చేశామని ఉద్ఘాటించారు. అయితే, ఇరాన్‌పై భూతల దాడుల గురించి ట్రంప్ ప్రస్తావించలేదు. నాటో కూటమి తీరుపైనా స్పందించలేదు. నాటో దేశాలు తమకు సహకరించడం లేదని ఆయన కొన్నిరోజులుగా అసంతృప్తి వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే. ఇరాన్‌తో చర్చల గురించి కూడా మాట్లాడలేదు. ట్రంప్ తన ప్రసంగంలో ఇంకా ఏం చెప్పారంటే..

హోర్మూజ్‌ను స్వాధీనం చేసుకోండి

"అమెరికా సైన్యం గతంలో ఎన్నో యుద్ధాల్లో పోరాటం సాగించింది. ఇరాన్‌పై పోరు 32 రోజులకు చేరింది. ఈ యుద్ధం ముగించడానికి కొంత సమయం పడుతుంది. రెండు ప్రపంచ యుద్ధాలు, కొరియా, వియత్నాం, ఇరాక్ యుద్ధాలు సంవత్సరాలపాటు కొనసాగాయి. ఇరాక్ యుద్ధభూమిలో అమెరికా సాయుధ బలగాలు వేగవంతమైన, నిర్ణయాత్మకమైన, తిరుగులేని విజయాలు సాధించాయి. అమెరికా సైనిక చర్య చాలా శక్తివంతమైనది, అద్భుతమైనది. అమెరికా అత్యంత శక్తివంతమైన దేశం అనే సంగతి మర్చిపోవద్దు. ఇరాన్‌లోని యురేనియం స్వాధీనం చేసుకోవడానికే ఈ యుద్ధం ప్రారంభించామన్న వాదనలో నిజం లేదు. ఇరాన్ అణు కేంద్రాలను చాలావరకు ధ్వంసం చేశాం. అక్కడున్న అణు ధూళి దగ్గరికి చేరడానికి కొన్ని నెలల సమయం పడుతుంది. ఇరాన్ అణు కార్యక్రమాలపై ఉపగ్రహాలతో నిఘా కొనసాగుతుంది. మరోసారి అణ్వస్త్రాల ఆలోచన చేస్తే క్షిపణులతో చావుదెబ్బ కొడతాం. హోర్మూజ్ విషయంలో ప్రపంచదేశాలు ఇప్పటిదాకా వాయిదా వేసుకున్న ధైర్యాన్ని కూడగట్టుకోవాలి. వెంటనే వెళ్లి ఆ జలసంధిని చేజిక్కించుకోవాలి. ఈ యుద్ధం.. భవిష్యత్ తరాల కోసం పెట్టుబడి

నా అధ్యక్ష పదవీకాలంలో గత ఐదేళ్లుగా అమెరికా విజయాలు సాధిస్తూనే ఉంది. ఇప్పుడు మునుపెన్నడూ లేనట్టి ఘన విజయం సాధించబోతున్నాం. అమెరికాతోపాటు ప్రపంచ భద్రత కోసమే ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ ప్రారంభించాం. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండడానికి ఎంతమాత్రం వీల్లేదు. అలాంటి ఆయుధాలు ఉండడం మనకు భరించలేని ముప్పు అవుతుంది. గత ఏడాది ఇరాన్ అణు కేంద్రాలను ధ్వంసం చేశాం. అయినా సరే అక్కడ అణ్వాయుధ కార్యకలాపాలు ఆగడం లేదు. మరోచోట అణు కేంద్రాలు నిర్మించాలని చూస్తున్నారు.

## కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

(మొదటి పేజీ తరువాయి)

వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి నిధులు తీసుకొని కాళేశ్వరం నిర్మించారని కేంద్ర మంత్రి తెలిపారు. భద్రాచలంలో ఉన్న గ్రామాలు ఏపీ పునర్విభజన చట్టంలో చేర్చారని... అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. ఎన్నికల ముందు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మాజీ సీఎంపై ఎందుకు విచారణ జరపలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిలదీశారు. ఈ క్రమంలో కాళేశ్వరం అంశంపై రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణమని, ఇదే విషయాన్ని నిపుణుల కమిటీ కూడా చెప్పిందన్నారు. కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుంది. ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్షకోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారు. విలీనం తర్వాత కూడా సోనియాగాంధీ ఇంటికి ఆయన వెళ్లారని కిషన్‌రెడ్డి అన్నారు.

## చికెన్ షాపులకు 40 మార్జిన్ ఇస్తున్నాం

రిటైల్ షాపుల ఆరోపణలపై హైదరాబాద్ సోమాజిగూడాలో గురువారం కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు రామిరెడ్డి , బాలసుబ్రహ్మణ్యన్ , రాజిరెడ్డి లు మాట్లాడారు. చికెన్ లైవ్ రేట్ తో పాటు రిటైల్ ధరలను పేపర్ ద్వారా ప్రకటనలు ఇస్తున్నామని తెలిపారు. గత కొన్నేళ్లుగా కిలోకు 40 రూపాయలు మార్జిన్ ఇస్తున్నామని , కరోనా సమయంలో కూడా అంతే ఇచ్చామని తెలిపారు. బంద్ లో ఉన్న వ్యాపారులు కిలోకు 30 రూపాయలు అడుగుతున్నారని... తాము 40 ఇస్తున్నామన్నారు. కొందరు కావాలనే వ్యాపారులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. కంపెనీలు నష్టాల్లో ఉన్నా కస్టమర్ పై భారం పడకుండా రేటును నిర్ణయిస్తున్నామని తెలిపారు. రిటైల్ వ్యాపారులతో తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని, వారికి వస్తున్న మార్జిన్ పై వివరించి చెబుతామని అన్నారు. మరోవైపు చికెన్ పై మార్జిన్ పెంచి, న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర రిటైల్ చికెన్ షాప్స్ అసోసియేషన్ చేస్తున్న బంద్ రెండో రోజుకు చేరుకుంది. ఏప్రిల్ 1 నుంచి బంద్ ప్రకటిస్తున్న రిటైల్ అసోసియేష్ సభ్యులు.. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్ పెంచేవరకూ నిరవధిక బంద్పాటిస్తామని హెచ్చరించింది. చికెన్ పై మార్జిన్ ఇవ్వకపోవడం పౌల్ట్రీ కంపెనీల తీరుకు నిరసనగా అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు రాజు, శ్రీనివాస్, గోపి, యాదగిరి, వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇటీవల 26 శాతం ఉన్న మార్జిన్ ను పౌల్ట్రీ కంపెనీలు16 శాతానికి తగ్గించాయని, దీనివల్ల చికెన్ షాపుల నిర్వాహకులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

## పర్సెంటేజీల ప్రకారమే సినిమాల ప్రదర్శన

ప్రదర్శించాలని హైదరాబాద్‌లోని 23 సింగిల్‌స్క్రీన్ థియేటర్ల యాజమాన్యాలు నిర్ణయించాయి. ఏప్రిల్ 3 నుంచి ఇది అమల్లోకి రానుంది. ఎగ్జిబిటర్లకు రెవెన్యూ షేర్ ఇలా.. సినిమా ప్రదర్శితమైన తొలివారం 60 శాతం, రెండోవారం 50 శాతం, మూడోవారం 40 శాతం. ఈ మేరకు తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రకటన విడుదల చేసింది. 23 మంది ఎగ్జిబిటర్లు తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌ను ఇటీవల సంప్రదించి.. తెలంగాణలోని పలువురు అగ్ర శ్రేణి డిస్ట్రిబ్యూటర్లతో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి థియేటర్లు ముఖ్యమైన ప్రదేశాల్లో ఉన్న ప్రీమియం థియేటర్లని, వాటిలో ప్రేక్షకులకు అన్ని సౌకర్యాలున్నాయని, అయితే ఈ థియేటర్ల నిర్వహణకు చాలా ఖర్చవుతోందన్నారు. ప్రస్తుత అద్దె విధానంతో వారు మనుగడ సాగించలేకపోతున్నామని తెలిపారు. పర్సంటేజీ ప్రాతిపదికన సినిమాలను ప్రదర్శిస్తామన్న తమ ప్రపోజల్‌ను డిస్ట్రిబ్యూటర్లు అంగీకరించారని చెప్పారు. శశిధర్ రెడ్డి మాత్రమే నిర్మాతలు, ఇతర భాగస్వాములతో మరింత చర్చించి, ఆ తర్వాత అభిప్రాయం చెబుతామన్నారని పేర్కొన్నారు. ఇకపై తెలంగాణలోని అన్ని సింగిల్ స్క్రీన్‌లలో సినిమాలను కేవలం శాతం ప్రాతిపదికనే ప్రదర్శిస్తామని, ఇది విడతల వారీగా జరుగుతుందని ఎగ్జిబిటర్లు తెలిపారని ఫిల్మ్ ఛాంబర్ ప్రకటనలో పేర్కొంది. మార్చి 11న బెంగళూరులో జరిగిన దక్షిణ భారత ఎగ్జిబిటర్ల సమావేశం లోనూ దీనిపై ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. మన తెలుగు రాష్ట్రాలు మినహా దేశంలోని అన్ని రాష్ట్రాల సింగిల్ స్క్రీన్‌లు పర్సంటేజీ విధానాన్ని మాత్రమే అనుసరిస్తున్నాయి. సింగిల్ స్క్రీన్‌ల మనుగడ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని డిస్ట్రిబ్యూటర్లు, సినీ నిర్మాతలకు ఫిల్మ్ ఛాంబర్ తెలిపింది. రెంటల్ విధానానికి బదులు పర్సంటేజీ విధానంలో సినిమాల ప్రదర్శన కోసం ఎప్పటి నుంచో ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు 23 థియేటర్ల యాజమాన్యాలు ముందడుగు వేశాయి.

## పార్లమెంట్ సాక్షిగా అబద్ధాలు

ఉందని కిషన్ రెడ్డి పేర్కొనడం చారిత్రక అవాస్తవమే కాదు.. తెలంగాణకు చేస్తున్న తీరని ద్రోహమని అన్నారు. విభజన చట్టానికి సవరణ తెచ్చి ఆర్డినెన్స్ ద్వారా ఏడు మండలాలను ఏపీకి కట్టబెట్టింది ముమ్మాటికి బీజేపీ ప్రభుత్వమేనని విమర్శించారు. కాళేశ్వరం పై రేవంత్ చేస్తున్న దుష్ప్రచారాన్ని వల్లెవేస్తూ పార్లమెంట్‌లో విషం కక్కుతారా? నాడు కాళేశ్వరంపై ప్రశంసలు కురిపించి, నేడు రాజకీయ లబ్ది కోసం అబద్ధాలా? తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తూ.. తెలంగాణ గొంతు కోస్తారా? అంటూ ప్రశ్నించారు. ఈ పాపంలో కిషన్ రెడ్డికి కూడా పాత్ర ఉందని పేర్కొన్నారు. చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ సాక్షిగా చరిత్ర వక్రీకరణకు పాల్పడి తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించారని వెల్లడించారు. కాళేశ్వరంపై రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే కిషన్ రెడ్డి పార్లమెంట్‌లో చేయడం కాంగ్రెస్, బిజేపీ చీకటి పొత్తుకు సాక్ష్యమని స్పష్టం చేశారు. ప్రపంచంలోనే అతి పెద్ద బహుళ దశల ఎత్తిపోతల ప్రాజెక్టుగా కాళేశ్వరం నిర్మించడం అబద్ధమా? 148 మీటర్ల దిగువ ప్రాంతం నుంచి 618 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయడం అబద్ధమా? . మండుటెండల్లో సైతం కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వల ద్వారా జలాలు రైతుల పొలాలకు చేరుతుండటం అబద్ధమా? ఏది అబద్ధం కిషన్ రెడ్డి? అంటు నిలదీశారు. పంట పొలాల్లో పారుతున్న కాళేశ్వరం జలాలను చూపించేందుకు నేను సిద్ధం. వచ్చేందుకు మీకు దమ్ముందా? అంటూ సవాల్ విసిరారు.

# ఈనెల 6వ తేదీన పోచంపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న “మూసీ ప్రక్షాళన

## గోదావరి జలాల సాధన” సదస్సును జయప్రదం చేయండి :గూడూరు అంజిరెడ్డి పిలుపు




**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 02(ప్రభాత సూర్య):** పోచంపల్లి పట్టణంలో ఈ నేల 6, 7 తేదీలలో రైతు సంఘం జిల్లా 3వ మహాసభలు నిర్వహిస్తున్న సందర్భంగా 6వ తేదీన పోచంపల్లి పట్టణంలోని జి.బి.ఆర్ గార్డెన్ లో “మూసీ ప్రక్షాళన – గోదావరి జలాల సాధన” పై నిర్వహిస్తున్న సెమినార్ లో రైతులు, వృత్తిదారులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం సీనియర్ నాయకులు, ఆహ్వాన సంఘం అధ్యక్షులు గూడూరు అంజిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక రైతు సంఘం మండల కార్యాలయంలో సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ “ కరపత్రం “ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ ఒకనాడు మూసీ నీరు స్వచ్ఛమైన త్రాగునీరుగా, సాగునీరుగా ప్రజలకు ఉపయోగపడిన జీవనదిగా విరసిల్లినదని తెలిపారు. కానీ పాలకుల విధానాల వల్ల, పరిశ్రమల పెట్టుబడిదారుల లాభాల కోసం పరిశ్రమల నుండి నిలబడి విషపు నీళ్లను, చెత్త, చెదారాన్ని , రసాయనిక వ్యర్థాలను మొత్తము మూసీ ప్రాజెక్టులో కలపడం వల్ల మూసీ జలాలు మొత్తము విషముగా మారాయని ఆవేదన వెలిబుచ్చారు. ఈ విషపు జలాలతో యాదాద్రి జిల్లాలోని 8 మండలాల్లో రైతులు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రధానంగా పోచంపల్లి ప్రాంతం 90 శాతం పైగా మూసీ విషపు నీళ్లతో విషముగా మారిందని అన్నారు. ఈ ప్రాంత రైతాంగం, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, మత్స్య కార్మికులు, పాడి రైతులు, గీత కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజలు అనారోగ్యాల పాలై ప్రాణాలు కూడా కోల్పోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా మూసీ విషపు జలాలను అరికట్టి గోదావరి జలాలను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయ గోదావరి జలాల కోసం ఈనెల 6న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్న సదస్సుల్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని అంజిరెడ్డి కోరారు. ఈ సదస్సులో ఆల్ ఇండియా కిసాన్ సభ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి, మూసీ ప్రక్షాళన గోదావరి జలాల పోరాట వేదిక గౌరవ అధ్యక్షులు పిట్టల శ్రీశైలం, జిల్లా కో – కన్వీనర్ ఎండి జహంగీర్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ రెడ్డి, మాటూరి బాలరాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, రైతు సంఘం జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి కొట రామచంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు పాల్గొన్నారు.



## మల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీలో “ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక” - గ్రామసభ

### ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి వివరించిన-సర్పంచ్ అన్నం మల్లేష

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 02(ప్రభాత సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం “ప్రజాపాలన –ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యచరణ ప్రణాళికలో భాగంగా మల్లారెడ్డి గూడెం గ్రామపంచాయతీలో సర్పంచ్ అన్నం మల్లేష అధ్యక్షతన ప్రజా పాలన గ్రామసభ నిర్వహించడం జరిగింది. సభ యందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించడం జరిగింది. ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజల ముందు వినిపించడమైనది. సర్పంచ్ అన్నం మల్లేష మాట్లాడుతూ ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలు అన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని కోరుతూ మల్లారెడ్డిగూడెం గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల పనులను చేపడతానని, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తానని, గ్రామంలోని పౌరులందరూ గ్రామ అభివృద్ధి కోసం తమవంతుగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరడం జరిగింది. సమావేశం నందు మల్లారెడ్డిగూడెం గ్రామం నందు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్న లబ్ధిదారుల వివరాలు తెలియజేయడం జరిగింది. వారి అభిప్రాయాలు సూచనలను తెలుసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు, సర్పంచ్ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థాయి ఉద్యోగులు అధికారులు, గ్రామ పెద్దలు, నాయకులు ,మహిళా సంఘాల సభ్యులు యువజన సంఘాలు ,ప్రజలందరూ పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తమ అభిప్రాయాలను తెలపడం జరిగింది.



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** హనుమాన్ జయంతి సందర్భంగా మాదాపూర్ డివిజన్ లో నీ గుట్టల బేగంపేట్‌లో జీ. బీ.డబ్ల్యూ.వై. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పూజ నిర్వహించి అనంతరం పానకం భక్తులకి పంచారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి జైశ్రీరామ్ అంటూ, జై హనుమాన్ అంటూ నినాదాలు తీస్తూ ప్రసాదలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జీ. బీ.డబ్ల్యూ.వై. అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగాహనుమాన్ జయంతి వేడుకలు..



మాదాపూర్ ప్రభాత సూర్య :హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఉమ్మడి మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టల బేగంపేట్‌లోని జి బి డబ్ల్యు వై యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హనుమాన్ జయంతి వేడుకల్లో ఉమ్మడి మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రాహుల్, లక్ష్మణ్, అశోక్, దిగంబర్, విజయ్, నీలేష్, పృథ్వీ,నాని,అఖిల్,బన్నీ,అనిల్, శ్రీకాంత్, సునీల్,, బంటి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. ఆ హనుమంతుని ఆశీస్సులు అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని నిర్వాహకులు తెలియజేశారు.

## ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ కష్టాలకు ‘షేరింగ్’ తోనే చెక్...

### మాదాపూర్ పోలీసుల సర్వేలో ఆసక్తికర అంశాలు....



**మాదాపూర్ ప్రభాత సూర్య:** ఐటీ హబ్ పరిధిలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని అరికట్టే వ్యూహంలో భాగంగా, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ఆదేశాల మేరకు మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక క్షేత్రస్థాయి సర్వే నిర్వహించారు. ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ పర్యవేక్షణలో సైబర్ టవర్స్ పరిసరాల్లో మార్నింగ్ పీక్ అవర్‌లో చేపట్టిన ఈ మాన్యువల్ సర్వేలో విస్తుపోయే నిజాలు వెల్లడయ్యాయి. కేవలం ఒక గంట వ్యవధిలోనే రోడ్డుకు నాలుగు వైపులా కలిపి ల10,138 మంది సింగిల్ రైడర్లు (వాహనంలో ఒక్కరే ప్రయాణించేవారు) ప్రయాణించగా, డబుల్ రైడర్లు కేవలం 3,584 మంది మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. అంటే డబుల్ రైడర్ల కంటే సింగిల్ రైడర్లు 6,554 అధికంగా ఉండటం వల్ల రహదారులపై వాహనాల సంఖ్య అనూహ్యంగా పెరిగి తీవ్రమైన ట్రాఫిక్ జామ్‌లకు దారితీస్తోందని ఈ సర్వేలో స్పష్టమైంది.ఒక్కొక్కరు ఒక్కో వాహనంపై ప్రయాణించడం వల్ల ట్రాఫిక్ రద్దీ పెరగడమే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ప్రయాణికులు అనేక ఇబ్బందులకు లోనవుతు న్నారని పోలీసులు పేర్కొన్నారు. ప్రయాణ సమయం వృథా కావడంతో పాటు అదనపు ఇంధన ఖర్చులు, ప్రమాదాల రిస్క్ మరియు శారీరక అలసట వంటి సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. దీనికి తోడు వాహనాల నుండి వెలువడే కార్బన్ ఉద్గారాల వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగి ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇవన్నీ తెలిసినప్పటికీ, అధిక శాతం మంది ఒంటరిగా ప్రయాణించడానికే మొగ్గు చూపడం ఆశ్చర్యకరమని, ఈ ధోరణి మారాల్సిన అవసరం ఉందని పోలీసులు అభిప్రాయ పడ్డారు.ఈ సర్వే కార్యక్రమంలో ట్రాఫిక్ ఏడీసీపీ-I హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ ఎస్ హెచ్ఓ శ్రీధర్ కుమార్, ఆర్.ఐ శ్రీకాంత్, ఎస్ఐలు టీవీ రావు, రాములు మరియు సిబ్బంది పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఐటీ ఉద్యోగులు మరియు సాధారణ పౌరులు తమ ప్రయాణాల్లో చిన్నపాటి మార్పులు చేసుకోవడం ద్వారా ట్రాఫిక్ రహిత సైబరాబాద్‌ను నిర్మించవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని అధికారులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా పటాన్చెరు చైతన్య నగర్‌లో శ్రీ మహాదేవుని ఆలయంలో హనుమాన్ విజయోత్సవం నిర్వహణ



**పటాన్చెరు, ఏప్రిల్ 2,ప్రభాత సూర్య :** పటాన్‌చెరు చైతన్య నగర్‌లోని శ్రీ మహాదేవుని ఆలయంలో హనుమాన్ విజయోత్సవం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు శ్రీ గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి , పటాన్‌చెరు ఎమ్మెల్యే శ్రీ గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, శ్రీ గూడెం పల్లవి విక్రం రెడ్డి పాల్గొన్నారు. ఉదయం 5 గంటలకు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించగా, అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో సాగాయి. ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సమగ్ర ఏర్పాట్లు చేసింది. మధ్యాహ్నం 12 గంటలకు అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు విశేషంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## మెట్ల బావి పార్క్ ప్రారంభోత్సవం చేసిన పిఏసీ చైర్మన్ ఎమ్మెల్యే గాంధీ...

### కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్....



**కొండాపూర్ ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న “ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యాచరణ”లో భాగంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాధవ హిల్స్ కాలనీలో రూ.95 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో అభివృద్ధి చేసిన మెట్ల బావి పార్క్ ను గురువారం ముఖ్య అతిథులుగా పీ.ఏ.సీ చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ , కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. అభివృద్ధి చేసిన ఈ పార్క్‌నుఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోందని తెలిపారు. కాలనీల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు విశ్రాంతి, వినోదం కల్పించేందుకు ఈ విధమైన పార్కులు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ.. కొండాపూర్ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఇంజనీరింగ్ విభాగం ఈఈ శిరీష, వర్క్ ఇన్స్పెక్టర్ రవి, సీనియర్ నాయకులు, శ్రీనివాస్ యాదవ్,సుద్దపల్లి విజయకృష్ణ, షేక్ చాంద్ పాషా, మంగళరావు తిరుపతి పటేల్, మారబోయిన రాజు యాదవ్, యూసఫ్, గోపి, కచ్చావా దీపక్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అర్ధ ఆకలి ఘటనపై బాలల పరిరక్షణ కమిషన్ విచారణ

మిర్యాలగూడ ఏప్రిల్ 2:– (ప్రభాత సూర్య): మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామపంచాయతీ శివారులోని బిసి బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినిలు అర్ధాకాలితో ఉన్నారని ప్రిన్సిపాల్ పై వచ్చిన ఆరోపణలపై రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యులు గోగుల సరిత విచారణ జరిపారు. మిర్యాలగూడ డివిజన్ లోని విద్యాసంస్థలను రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యులు సరిత తనిఖీ చేశారు. మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లోని దామరచర్ల బిసి బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలను మోకాళ్లపై నిలబెట్టడం, భోజనం విషయంలో ప్రిన్సిపాల్ వ్యవహరించిన తీరు దిన పత్రికల్లో రావడం, సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్పందించిన కమిషన్ సభ్యులు ఆకస్మికంగా వచ్చారు. తోలుత వాడపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం మెను పరిశీలించారు. విద్యార్థిని, విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో డిజిటల్ బోధనను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులను భోజనం ఎలాఉందని అడగగా బాగుందన్నారు. కౌన్సిలర్ పి. శ్రీనివాస్ పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయులు లాలునాయక్ కృషి చేస్తున్నారని ప్రజావిరాళాలతో తాగు నీటి సౌకర్యం కల్పించారని



అన్నారు. బిజెవైఎం నాయకులు నేరెళ్ల అజయ్ పాఠశాలకు వచ్చిన సరుకులు పిల్లలతో మోయించారని కమిషన్ సభ్యులకు ఫిర్యాదు చేయగా ఇలాంటి సంఘటనలు జరగకూడదని ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట బాలల హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా కన్వీనర్ చింతా కృష్ణ, దామరచర్ల ఐసిడిఎస్ పిఓ ఎన్. చంద్రకళ, ఎంఇఓ డి. ధర్మానాయక్ లున్నారు.



## గ్రామాలలో వినియోగదారులకు తప్పని గ్యాసు తిప్పలు..

**ప్రభాత సూర్య నర్సాపూర్ ఏప్రిల్02:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బోర్పట్ల గ్రామంలో గత 20 రోజులుగా భారత్ గ్యాసు రాకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.గురువారం బోర్పట్ల గ్రామంలో గ్యాసు సిలిండర్లను లైన్లో పెట్టుకుని మహిళలు గ్యాసు కోసం పడి గాపులు కాస్తున్నారు. బుకింగ్ చేసుకున్న కూడా గ్యాసు సప్లయ్ చేయడంలో గ్యాసు ఏజెన్స్ వారు ఇవ్వడంలేదంటూ లబోదిబో మంటున్నారు.గురువారం ఉదయం గ్యాసు వచ్చినప్పటికీ బుకింగ్ చేసిన వారికి చాలామందికి ఇవ్వకపోవడంతో గ్యాసు వినియోగదారులకు గ్యాసు తిప్పలు తప్పడంలేదంటూ ఆవేదనకు గురవుతున్నారు.దీనికి తోడు వినియోగదారులు బుకింగ్ చేసుకున్న కూడా గ్యాసు ఇవ్వకుండా ఇతరులకు బ్లాకులో విక్రయిస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు.ఇది ఇలాగే కొనసాగితే ముందు ముందు వినియోగదారులకు గడ్డుకాలం తప్పదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్యాసు బ్లాక్ లో విక్రయించకుండా తగు చర్యలు తీసుకొని వినియోగదారులకు న్యాయం చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

## పటాన్చెరు లోని వివిధ కాలనీలో ఏర్పాటుచేసిన హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్





**పటాన్చెరు, ఏప్రిల్ 2,ప్రభాత సూర్య :** పటాన్చెరు పట్టణంలోని వివిధ కాలనీలలో హనుమాన్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలలో పాల్గొని భక్తి భావంతో శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్న మాద్రి పృథ్వీరాజ్. అలాగే పటాన్చెరు శాంతినగర్ హనుమాన్ మందిరంలో మాజీ జెడ్పిటిసి మాద్రి జైపాల్ తో కలిసి మరియు రామ మందిర్ వద్ద బంటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా జరిగిన అన్నదాన కార్యక్రమంలో శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి తో కలిసి అన్న వితరణ చేసి సేవా భావాన్ని చాటారు. అలాగే పటాన్చెరువు పట్టణం వెంకటేశ్వర కాలనీలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాద్రి దేవేందర్ రాజు.పట్టణంలోని పలు కాలనీలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొని ప్రజలతో కలిసిమెలిసి, వారి ఆనందంలో భాగమై నిజమైన ప్రజానాయకుడిగా నిలిచారు. మానవ సేవే మాధవ సేవ" అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతున్న నాయకుడు. ప్రజల మధ్య... ప్రజల కోసం... ప్రజలతో కలిసి పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్.

## జి చెన్నారంలో ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం - గుర్రం సాంబయ్య



**నల్గొండ ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం నల్గొండ మండలం జి చెన్నారం గ్రామం లో, స్థానిక సర్పంచ్ గుర్రం సాంబయ్య ఆధ్వర్యంలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సెక్రెటరీ పరుక్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిపై సమావేశంలో వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని, గ్రామాలలో మౌలిక వసతులతో పాటు గ్రామ అభివృద్ధికి కావలసిన అనేక కార్యక్రమాలను సర్పంచుల ఆధ్వర్యంలో అభివృద్ధి విషయం లో అడుగులు వేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు సన్న బియ్యం ఉచిత కరెంట్ ఫ్రీ బస్సు రైతు భరోసా రైతు రుణమాఫీ వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుందని అన్నారు. ప్రజా పాలనలో ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చిన ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ గుర్రం సాంబయ్య మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ సమస్యలపై వినతి పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు దశలవారీగా అన్ని కుటుంబాలకు ఇవ్వాలని కోరారు. పారిశుద్ధం మంచినీటి సరఫరా, ఉచిత కరెంటు రాణి ప్రజలు గ్రామంలో ఉన్నారని వారికి తక్షణమే ప్రభుత్వ సహాయం అందే విధంగా చేస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ కలిసికట్టుగా ఉండి సహకరించాలని కోరారు. ప్రజా పాలన కార్యక్రమానికి పాల్గొన్న ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు ప్రజలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.


## సాయి నైసా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ భవనాన్ని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి



**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ నగరంలోని ఆర్టీసీ కాలనీ బస్టాండ్ వెనకాల నూతనంగా ఏర్పాటు చేసిన సాయి నైసా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నూతన భవనాన్ని, గురువారం రాష్ట్ర రోడ్డు భవనాల సినిమా ఆటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. సందర్భంగా అతిథులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉత్తమ వైద్య సేవలు అందిస్తూ నేడు నూతన భవన్లోకి ప్రవేశిస్తున్న హాస్పిటల్ డాక్టర్లకు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.తక్కువ ఖర్చులోనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ అబ్బగోని కవిత రమేష్, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, హాస్పిటల్ చైర్మన్ రాపోలు దత్త గణేష్, డైరెక్టర్ హాస్పిటల్ రాపోలు అవంతు, డాక్టర్లు రాపోలు అనిల్ కుమార్,దేవి, నగర ప్రముఖులు వివిధ పార్టీల నాయకులు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## 11వ డివిజన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో కార్పొరేటర్ పాలకూరి సుమలత సంతోష్ గౌడ్

**నల్గొండ ప్రభాకర్ సూర్య :** భాగంగా గురువారం నల్గొండ నగర కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ పాలకూరి సుమలత సంతోష్ గౌడ్, ఆధ్వర్యంలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్గా జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో తమ డివిజన్లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన లభించిందని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించడం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్లు 6 గ్యారంటీల పథకాలు అమలయ్యే తీరును ప్రజలు గుర్తించాలని అన్నారు. తమ డివిజన్లో ఉన్న అనేక సమస్యలపై ప్రజలు వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని, ప్రజలు ఇచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం పార్టీ నాయకులు దండంపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.





## డీవీకే రోడ్డులో కేవీఎం డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించిన- కార్పొరేటర్ పిల్లి కృష్ణంరాజు

**నల్గొండ ప్రభాత సూర్య:** నల్గొండ నగరంలోని దేవరకొండ రోడ్డు సంరక్ష హాస్పిటల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన కేవీఎం డెంటల్ హాస్పిటల్ ను స్థానిక కార్పొరేటర్ పిల్లి కృష్ణంరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారిని శాలులతో సత్కరించారు. అభివృద్ధి చెందుతున్న నగరంలో భాగంగా దేవరకొండ రోడ్డులో డెంటల్ హాస్పిటల్ ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. మెరుగన్న వైద్య సేవలు అందిస్తూ ప్రజల నుండి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. డాక్టర్ మహేశ్వరి మాట్లాడుతూ దేవరకొండ రోడ్డులో డెంటల్ హాస్పిటల్ సేవలు ప్రారంభించామని అన్నారు. ప్రజలందరూ హాస్పటల్ సందర్శించి తమ దంతాలను సురక్షంగా ఉంచుకునే విధంగా జాగ్రత్తలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావును, కేటీఆర్,ను విమర్శించడం బీర్ల ఐలయ్యకు సబబుకాదు

**తుర్కపల్లి ,ఏప్రిల్ 2 ప్రభాతసూర్య:** మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ లను విమర్శించే స్థాయి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ ఏపాటి అభివృద్ధి చేశారని, సమయం దొరికినప్పుడల్లా పెద్ద పెద్ద నాయకులపై అవాకులు,చెవాకులు మాట్లాడినంత మాత్రాన పెద్దినోవి ఐపోరని, స్థాయికి మించి పెద్ద మాటలు మాట్లాడుతున్నారని అన్నారు.అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ప్రజపాలన పేరుతో గ్రామపంచాయతీ వద్ద గ్రామసభలు పెడుతున్నారు కానీ,ఇచ్చిన హామీలు నెరవేర్చక కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొప్పుల అమరేందర్



,బొమ్మలరామారం, యాదగిరిగుట్ట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోలగోని వెంకటేష్ గౌడ్, కర్రె వెంకటయ్య, మండల సెక్రెటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు తలారి శ్రీనివాస్, గిద్దె కరుణాకర్ ,రాజేష్ నాయక్ ,మాజీ సర్పంచులు గుంటి శ్రీశైలం యాదవ్, సురేష్ ,నాయకులు వెంకట నరసింహారెడ్డి ,రమేష్ సదుల్లా ,గడ్డమీది యాదగిరి, వంగరి రమేష్, ఓర్సు బిక్షపతి ,పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేదల నివాస స్థలాలను పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నాన్ని మానుకోవాలి..

### నడిగడ్డ తాండ గిరిజన సంక్షేమ సంఘం నాయకుల డిమాండ్..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** నడిగడ్డ తండావాసులు శేరిలింగంపల్లి మండల రెవెన్యూ కార్యాలయ ఆఫీసర్ కు గురువారం రోజు వినతి పత్రాన్ని అందజేశారు. తదంతరం మేము గత 50 సంవత్సరాలకు పైగా ఈ ప్రాంతంలోనే జీవించుచున్నాము. మేమంతా ఎస్సీ ఎస్టీ బీసీ ఇతర మైనార్టీ వర్గాల చెందిన, వెనుకబడిన, పేదవాళ్ళము. ఈ ప్రాంతం చుట్టుపక్కల కూలి పనులు చేస్తూ మరియు ఇతర చిన్న చిన్న పనులు చేస్తూ జీవిస్తున్నాము, మరో ప్రాంతానికి మమ్ములను వేరే ప్రాంతానికి తరలించిన మా జీవనోపాధికి తీవ్ర విఘాతం కలుగుతుంది. ప్రభుత్వం నుండి మాకుఎలాంటి లబ్ది కలగా పోయిన మాకు మేమే జీవనోపాధి కల్పించుకుని బతుకుతున్నాం. ఈ పరిస్థితుల్లో మరో ప్రాంతానికి తరలించి గృహ నిర్మాణం జరిపి మా జీవనోపాధికి ముప్పు చేయకండి, ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన చేసిన వాగ్దానాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు అనే పథకం కింద పేదలు నివసిస్తున్న స్థలాలలో ఇండ్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇచ్చి ఇల్లు కట్టిస్తామని హామీ ని అమలు చేయాలని అందులో భాగంగామా తండా లో ఉన్న పేద ప్రజల ఇండ్లకు ప్రతి ఒక్కరికి 5 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇప్పుడు మేమున్న స్థలాల లో



యధాతదము గా మా ఇండ్లు మేము నిర్మించుకొనుటకు ప్రభుత్వం అనుమతించాలని తండా గిరిజన సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

# కార్తికేయ వాజ్‌పాయ్ మొదటి నవల ద అన్ బికమింగ్‌కు దలైలామా ఆశీర్వాదం..

## హైదరాబాద్ లో ఘనంగా లాంచ్ ..



**సైబరాబాద్ ప్రభాత సూర్య :** ఆధునిక జీవితంలో గుర్తింపు , బర్నౌట్ జీవిత అర్థం కోసం వెతకడం గురించిన సంభాషణలు ఎక్కువగా ప్రభావం చూపుతున్న ఈ కాలంలో, మొదటిసారి రచయిత మరియు న్యాయవాది కార్తికేయ వాజ్పాయ్ తన నవల ద అన్ బి కమింగ్ ను హైటెక్ సిటీలోని క్రాస్‌వర్డ్ బుక్‌స్టోర్‌లో ఆవిష్కరించారు . ఈ కార్యక్రమం పాఠకులు, రచయితలు, వృత్తి నిపుణుల నుండి వైవిధ్యమైన సమూహాన్ని ఆకర్షించింది. గుర్తింపు, ఉద్దేశ్యం , స్వయం అవగాహనపై కేంద్రీకృతమైన ఆకర్షణీయమైన సాయం త్రం ఇది. ఈ పుస్తకానికి హిస్ హోలినెస్ దలైలామా స్వామి సర్వోరియానంద రాసిన ముందుమాటలు ఉన్నాయి. ఇవి సమకాలీన జీవితంపై విస్తృత దార్శనిక సంభాషణలో ఈ నవలను స్థానం కల్పిస్తాయి. సాధారణ పుస్తక ఆవిష్కరణ కంటే ఎక్కువగా, ఈ సాయంత్రం వ్యక్తిగత వికాసం, అంతర్గత విచారణ, ముందుగా నిర్వచించబడిన గుర్తింపులను వదిలేయడం అనే భావనపై ఇంటరాక్టివ్ అన్వేషణగా మారింది. చర్చలు ప్రతిబింబనకు డైనమిక్ వేదికను సృష్టించాయి. ఈరోజు వేగవంతమైన ప్రపంచంలో స్పష్టత మరియు అర్థం కోసం వెతికే హాజరీలతో ఈ చర్చలు బలంగా ప్రతిధ్వనించాయి. ఆవిష్కరణలో మాట్లాడుతూ రచయిత కార్తికేయ వజ్పాయి ఇలా అన్నారు. ది అన్‌బికమింగ్ అనేది, మన బాధలలో చాలా భాగం భయం, ఆశల వల్ల ఏర్పడిన గుర్తింపులను అంటుకోవడం నుండి వస్తుందనే అవగాహనపై ఆధారపడి ఉంది. ఇది మనల్ని ఒక వ్యక్తిగా పరిమితం చేసే ఏకైక విషయం. కాబట్టి, రూపం లేనివాడిగా, ఆలోచనలు లేనివాడిగా ఉండండి. మీ స్వయం-సృష్టించిన చిత్రం నుండి ఇతరులు మీపై రుద్దిన అవగాహనల నుండి మిమ్మల్ని విముక్తి చేసుకోండి. అన్‌బికమింగ్ అనేది ఒక నిశ్శబ్దమైన తిరిగి రావడం జీవితం దాని ఉద్దేశ్యాన్ని బయటపెట్టేలా అనుమతించడానికి ఆహ్వానం, దానిపై మనం ఒక ఉద్దేశ్యాన్ని రుద్దకుండా. ఆధునిక జీవితంలో అంతర్గత విచారణ చాలా అవసరం. ఇది మనం స్పష్టతతో చర్య తీసుకోవడానికి అనుమతిస్తుంది, అదే సమయంలో ఉనికి, అవగాహనలో గట్టిగా నిలబడటానికి సహాయపడుతుంది. ఈ సెషన్ పుస్తక సంతకాలతో ముగిసింది, ఇక్కడ పాఠకులు రచయితతో వ్యక్తిగతంగా మాట్లాడే మరియు పరస్పరం ప్రతిస్పందించే అవకాశం పొందారు. పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా చేత ప్రచురించబడిన ద అన్ బి కమింగ్ ఒక ధ్యానాత్మక నవల. ఇది ప్రముఖ క్రికెటర్ సిద్ధార్థ్ , అతని ప్రయాణాన్ని రూపొందించిన అనుభవజ్ఞుడైన కోచ్ అజయ్ మధ్య అభివృద్ధి చెందుతున్న సంబంధంపై కేంద్రీకృతమై ఉంది. వారి దీర్ఘకాలిక గురు-శిష్య బంధం పరీక్షించబడినప్పుడు, ఇద్దరూ గుర్తింపు యొక్క భ్రమలు, అజ్ఞాతం యొక్క భయం, ఆశల భారాన్ని ఎదుర్కొనవలసి వస్తుంది. కథనాత్మక కథనాన్ని భావోద్వేగ సత్యం, దార్శనిక విచారణతో మిళితం చేస్తూ, ఈ నవల వారసత్వంగా వచ్చిన స్వయం-రూపాలను వదిలేయడం, ఒకరి మూల స్వభావానికి తిరిగి రావడం అనే కళను ప్రతిబింబిస్తుంది. కర్తికేయ వజ్పాయి ఒక అనుభవజ్ఞుడైన న్యాయవాది, న్యూఢిల్లీలో ప్రధాన కార్యాలయం కలిగిన లా ఫర్మ్ యజమాని. మాజీ రాష్ట్ర స్థాయి క్రికెటర్ అయిన అతను ప్రస్తుతం లాయర్స్ క్రికెట్ వరల్డ్ కప్‌లో టీమ్ ఇండియా లాయర్స్‌ను ప్రతినిధీకరిస్తున్నారు. అతను ట్రాన్స్‌సెండెంటల్ మెడిటేషన్, క్రియా యోగా, బౌద్ధ గ్రంథాలు, అద్వైత వేదాంత అధ్యయనంలో సుదీర్ఘకాలంగా పాల్గొంటున్నారు. అంతర్గత విచారణపై అతని వ్యక్తిగత ప్రయాణం అతని రచనలో స్పష్టత, నిజాయితీ మరియు అనుభవాత్మక లోతును అందిస్తుంది. ఇది అతన్ని ఆధునిక భారతీయ సాహిత్యంలో ఒక ప్రతిబింబాత్మక ఆలోచనా నాయకుడిగా , ఎమర్జింగ్ వాయిస్‌గా స్థాపిస్తుంది.



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**తుర్కపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతసూర్య:** తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజ ఆంజనేయ స్వామికి అభిషేకాలు, చందనాభిషేకం అనంతరం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలు హైకోర్టు అడ్వకేట్ తుల్లా కిష్టయ్య, ఎలగల రాజయ్య, పోరెడ్డి పాపయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,గ్రామ సర్పంచ్ సోమల వెంకటేశం, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ ,ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్,తుల్లా రంగనాథ్, రవికాంత్, రమాకాంత్, ఈశ్వర్, పోరెడ్డి శ్రీనివాస్, ఏలగల ఆంజనేయులు, పడాల శ్రీకాంత్, డాక్టర్ ఆకుల దేవయ్య, బొ రెడ్డి హనుమంత రెడ్డి, పత్తిపాటి హనుమంతరావు, వార్డు సభ్యులు, గ్రామ యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**తుర్కపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతసూర్య:** తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజ ఆంజనేయ స్వామికి అభిషేకాలు, చందనాభిషేకం అనంతరం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలు హైకోర్టు అడ్వకేట్ తుల్లా కిష్టయ్య, ఎలగల రాజయ్య, పోరెడ్డి పాపయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,గ్రామ సర్పంచ్ సోమల వెంకటేశం, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ ,ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్,తుల్లా రంగనాథ్, రవికాంత్, రమాకాంత్, ఈశ్వర్, పోరెడ్డి శ్రీనివాస్, ఏలగల ఆంజనేయులు, పడాల శ్రీకాంత్, డాక్టర్ ఆకుల దేవయ్య, బొ రెడ్డి హనుమంత రెడ్డి, పత్తిపాటి హనుమంతరావు, వార్డు సభ్యులు, గ్రామ యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కళాకారుని అంతిమయాత్రలో పాల్గొని శవ పేటికను మోసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**తుర్కపల్లి,ఏప్రిల్ 2 ప్రభాతసూర్య:** తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర గాయకుడు కళాకారుడు ఎండి జహంగీర్ గురువారం మరణించడంతో ఆయన అంతిమ యాత్రలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని శవపేటికను(జానాజా డోలి) నీ మోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్ళతో ప్రజల గుండెల్లో చైతన్యం నింపిన గొప్ప యోధుడు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నుండి అలాగే తన వంతు జహంగీర్ కుటుంబానికి సహాయ సహకారాలను అందజేస్తామన్నారు. ఉద్యమ సమయంలో ప్రస్తుత సమయంలో గజ్జల శబ్దంతో గలమెత్తిన విప్లవ స్వరానికి జోహార్లు తెలిపారు. బలుగు బలహీన వర్గాల కన్నీళ్లను గీతలుగా మలిచిన మహానుభావునికి నివాళులర్పిస్తున్నట్టు తెలిపారు. తన గాత్రంతో ప్రజల సమస్యలను ప్రపంచానికి వినిపించిన మహోన్నత వ్యక్తిత్వానికి జోహార్లని కళాకారుడిగా మాత్రమే కాదు సమాజ మార్గదర్శిగా నిలిచిన మహానుభావుడని ఆయన స్వరం ఆగిపోయిన ఆయన ఆలోచనలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు

## యుద్ధం వద్దు శాంతి కావాలంటు ఈనెల 4న ప్రజా సంఘాల శాంతి ర్యాలీ



**మిర్యాలగూడ ఏప్రిల్ 2 :-( ప్రభాత సూర్య):** ఇజ్రాయిల్ అమెరికా కలసి ఇరాన్ పై జరుపుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపే శాంతి చర్చలు కొనసాగించాలని నినాదంతో ఈ నెల 4 న మిర్యాలగూడ పట్టణంలో అన్ని రాజకీయ, కుల, ప్రజా సామాజికవేత్తలు అందరూ కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బీసం రామయ్య ,డాక్టర్ జాడి రాజు ,కస్తూరి ప్రభాకర్ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య లు తెలిపారు. గురువారం స్థానిక మిర్యాలగూడలోని అమరవీరుల స్థూపం వద్ద వివిధ ప్రజాసంఘాలు రాజకీయ పార్టీలు సామాజికవేత్తలతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ యుద్ధం ద్వారా ఆ మూడు దేశాలే కాకుండా యావత్ ప్రపంచం మొత్తం అనేక సమస్యలతో అల్లాడుతుందని ఇలాగే యుద్ధం కొనసాగితే బడుగు బలహీన వర్గాల దేశాలు ప్రజలు అనేక సమస్యల వలలో చిక్కుకోవడం జరుగుతుందని అన్నారు. ఈనెల 4న మిర్యాలగూడలో జరిగే శాంతి ర్యాలీలో ప్రజాస్వామ్యవాదులు, విద్యావంతులు, మేధావులు అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సామాజిక నాయకురాలు ఉదయ కిరణ్మయి ,దశరథ నాయక్, రవి నాయక్ ,ధర్మ సమాజ పార్టీ ఎల్లయ్య జన విజ్ఞానం యొక్క రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్,రావు, హరికృష్ణ, బిఆర్ఎస్ నాయకులు సోయబ్ నాగేశ్వరరావు, మురళి యాదవ్, ముస్లిం మైనార్టీ సంఘాలు వివిధ ప్రజాసంఘాలు పాల్గొన్నారు

## గోపు నిఖిల్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ విగ్రహ ఆవిష్కరణ

**ఆలేరు ఏప్రిల్ 2 ప్రభాత సూర్య:** ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో గోపు నిఖిల్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో హనుమాన్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. గ్రామ ప్రజలు ఐక్యంగా ఉండి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు నీలం పద్మా వెంకటస్వామి, గుడి కమిటీ అధ్యక్షులు రావి మధుసూదన్ రెడ్డి, గోపు నవీన్ రెడ్డి, పుట్ట పవన్, మైల శ్రీశైలం, బీదని బాలరాజు, కొండ చంద్రారెడ్డి, గంగాధరి సుధీర్, ఎండి గోరెమియ, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, బండి శ్రీనివాస్, ఇంజ రాజు, జనగాం వెంకటపాపి రెడ్డి, కోటగిరి పాండరి, కోరకప్పుల కిష్టయ్య, సంగి స్వామి తదితరులు పాల్గొన్నారు.





## సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఆధ్వర్యం లో డిఎల్ పాండు కు సన్మానం - డాక్టర్ కేశవులు ముదిరాజ్

**నల్గొండ ప్రభాత సూర్య :** తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన డీఎల్ పాండు ను సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం రాష్ట్ర హైకోర్టు లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ను శాలువాతో ఘనంగా సన్మానించారు. రానున్న కాలంలో పేద ప్రజలకు ఉన్నత సేవలు అందించి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది లుక్మాన్ అలీ, తండ కుమారస్వామి గౌడ్, మందడి రాంరెడ్డి, మేఘావత్ అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బహుజనులు రాజ్యాధికారాన్ని సాధించవచ్చు అని నిరూపించిన గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పారెడ్డి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (ప్రభాత సూర్య) :** ప్రజలు అందరు కలిసి ఏకమై రాజ్యాధికారాన్ని సాధించవచ్చు అని నిరూపించిన ఒక గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కూకట్ పల్లి నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ కింది పుష్పారెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా బాలానగర్ లో గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్, కూకట్ పల్లి నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పారెడ్డి, పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల విప్లవ వీరుడు తెలంగాణ తొలి బహుజన వ్యవస్థాపకుడు, మొగల్ పాలకుల గుండెల్లో సింహ స్వప్నం అయ్యాడని అన్నారు. పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు, గొప్ప సామాజిక బహుజన విప్లవకారుడు, కుల, మత, జాతి వర్గ విభేదాలు లేని సమాజం కోసం దాదాపు 350 ఏండ్ల కిందనే కృషి చేసిన బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. ఆధిపత్య అగ్రకుల పాలకులు బహుజనులను అణగద్రొక్కుతున్న 17వ శతాబ్దంలోనే స్వీయ సైన్యంతో దక్కన్‌పై బహుజనుల సంక్షేమ బాధ్యత తీసుకొని తొలి బహుజన రాజ్య స్థాపన చేసిన గొప్ప వీరుడు, తొలి బహుజన రాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. మహాత్మా జ్యోతిరావు ఫూలే కంటే ముందే సామాజిక న్యాయం అమలు చేసిన గొప్ప సామాజిక విప్లవకారుడు, రాచరికపు వ్యవస్థ నీడలో అగ్రకులాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా, జమీందార్లు, జాగీర్దాల అరాచకాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన వీరుడతను. ఖిలాషాపూర్‌ను కేంద్రంగా చేసుకొని మొఘలుల ఆధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ కమిటీ డైరెక్టర్ ఎరుపుల మహేందర్, యువ నాయకుడు బతుల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు మజ్జిగ, పానకం పంపిణీ చేసిన బిఆర్ఎస్వి విద్యార్థి నాయకుడు అశ్వంత్ కుమార్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (ప్రభాత సూర్య) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ చౌరస్తాలో హనుమాన్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్వి విద్యార్థి నాయకుడు అశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ, పానకం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాచర్ల భద్రయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ జయంతి వంటి పర్వదినాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమల ప్రసన్న నగర్ మాజీ అధ్యక్షులు శేఖర్, ప్రదీప్ రెడ్డి, జగదీష్, రవీందర్రావు, రమేష్, నరహరి గౌడ్, మారుతి ప్రసాద్, అఖిల్, కళ్యాణ్, రాకేష్, జైహింద్, సోనాల్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు చల్లని మజ్జిగ, పానకం పంపిణీ చేయడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రతి ఒక్కరు తమ పరిసర ప్రాంతాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలి

ఆల్విన్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి

రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి




**కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (ప్రభాత సూర్య) :** ప్రతి ఒక్కరు తమ చుట్టుప్రక్కల గల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోగల రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామకృష్ణ వీధిలో రోడ్లపై పేరుకుపోయిన మట్టి కుప్పలు చెత్త తీసివేసే కార్యక్రమానికి ఆల్విన్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి, జవాన్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొని రామకృష్ణ వీధిలో రోడ్లు శుభ్రం చేయించారు. అనంతరం జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ మా కాలనీలో ఏ కార్యక్రమమైనా విజయవంతం చేయుటకు మున్సిపల్ అధికారులకు అందుబాటులో ఉండి కాలనీలో ఏ సమస్య ఉన్న క్షణాల్లో పరిష్కరించడానికి శాయ శక్తుల కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి నర్సింగ్ రావు, సూర్యనారాయణ, శ్రీధర్, ప్రసాద్, నాని, రమణ, బాబి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సంజీవిని హనుమాన్ దేవాలయ 30వ వార్షికోత్సవం

హిందువులందరూ సనాతన ధర్మాన్ని ఆచరించాలి

బాలాజీ నగర్ హౌసింగ్ బోర్డు కాలనీ అధ్యక్షులు సాధు ప్రతాప్ రెడ్డి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి బాలాజీ నగర్ శ్రీ సంజీవిని హనుమాన్ దేవాలయం 30 వ వార్షికోత్సవం, హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ ఛైర్మన్ గూడేపు కొండల్ రావు, గూడెపు నాగరాజు ఆహ్వానం మేరకు బాలాజీ నగర్ హౌసింగ్ బోర్డు కాలనీ అధ్యక్షులు సాధు ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులందరూ సనాతన ధర్మాన్ని ఆచరించాల్సిన అవశ్యకృత ఎంతైనా ఉందన్నారు. భారతీయ పురాణాలలో అపారమైన భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీకగా నిలిచిన హనుమంతుని జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందని అన్నారు. నేటితరం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.

# ప్రధాన పత్రికల్లోని ప్రతీ జర్నలిస్ట్ కు అక్రిడిటేషన్ కార్డ్స్ ఇవ్వాలి

### మంత్రి కోమటిరెడ్డికి, మండలి చైర్మన్ గుత్తాకు జర్నలిస్టుల వినతిపత్రం.

### జర్నలిస్టుల అక్రెడిటేషన్ లపై సీయంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తా - మంత్రి కోమటి రెడ్డి.

### అందరికీ అక్రెడిటేషన్ వచ్చేందుకు కృషి : చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి





**నల్లగొండ ప్రభాత సూర్య :** జిల్లా కేంద్రంతో పాటు, మున్సిపల్ కేంద్రాలలో, డెస్క్ లలో ప్రధాన పత్రికల్లో పనిచేసే ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని, సీయం రేవంత్ రెడ్డి తో మాట్లాడతామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రధాన పత్రికల జర్నలిస్ట్ లు మంత్రిని, శాసన మండలి చైర్మన్ని వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు సమర్పించారు. జిల్లా, మున్సిపల్ కేంద్రాల్లో పనిచేసే ప్రధాన పత్రికల రిపోర్టర్లకు,, డెస్క్ జర్నలిస్టులకు, అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి రిపోర్టర్లకి కొత్త జీవోతో అక్రిడిటేషన్ల రాని పరిస్థితిని ఈ సందర్భంగా మంత్రి, చైర్మన్ కి వెర్వరుగా వివరించారు. గతంలో ఇచ్చిన మాదిరిగానే ఈసారి కూడా ప్రధాన పత్రికల్లో పనిచేసే ప్రతి జర్నలిస్ట్ కి అక్రిడిటేషన్ కార్డ్స్ ఇవ్వలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎవరూ ఆందోళన చెందవద్దని సీయం, ఐఅండ్ పీఆర్ కమిషనర్ తో మాట్లాడి సమస్య పరిస్కారానికి కృషి చేస్తానన్నారు. సంభంధిత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు కమిషనర్ తోనూ దీనిపై చర్చించి అక్రిడిటేషన్స్ సమస్య పరిస్కారం కోసం కృషి చేస్తానని మండలి చైర్మన్ గుత్తా సుఖేందరు రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల బ్యూరో ఇంచార్జిలు మర్రి మహేందర్ రెడ్డి, చింతకింద గణేశ్, చల్లా సాంబశివారెడ్డి, ఎడిషన్ ఇంచార్జిలు కల్యాణ నాగేశ్వరరావు, బొడ్డు జనార్దన్ రెడ్డి, సీనియర్ రిపోర్టర్లు పులి మామిడి మహేందర్ రెడ్డి, మీసాల శ్రీనివాస్, గుండాల యాదగిరి, జిన్నా శ్రీనివాస్ రెడ్డి, పోగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 02(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి తెలుగు బహుజన చక్రవర్తి ఢిల్లీ సుల్తాన్లను సవాలు చేసి తరిమి కొట్టిన ధైర్యవంతుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పందుల యాదగిరి గౌడ్, గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు వీరమళ్ల యాదయ్య గౌడ్,కంఠ మహేశ్వర స్వామి దేవాలయం అధ్యక్షుడు పాలకూర్ల యాదయ్య గౌడ్, పెద్దగోని విష్ణు, పాలకూర్ల స్వామి, నీళ్ల యాదయ్య, నాతి సత్తయ్య, పాలకూర్ల జంగయ్య, పట్నం బాలకృష్ణ, బొంగు ముకేష్, బద్దం జంగయ్య,బాలగొని బాలరాజు,మొగుదాల ప్రదీప్,బద్దం నరేష్ తదితరులు పాల్గొన్నారు

## దైవచింతనను అలవర్చుకోవాలి : సర్పంచ్ రమాదేవి నరసింహ గౌడ్

మునుగోడు ఏప్రిల్ 02 (ప్రభాత సూర్య): మునుగోడు మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి,ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించి స్వయంగా భక్తులకు వడ్డించారు..సర్పంచ్ దంపతులను సన్మానించారు..హనుమాన్ ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు..వార్డు సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.





## ధాన్యానికి ధర పై పలు రైస్ మిల్లులను సందర్శించిన ఎమ్మెల్యే బి ఎల్ఆర్

**మిర్యాలగూడ ఏప్రిల్ 2:-( ప్రభాత సూర్య):** ప్రస్తుత రబీ సీజన్ రైతుల ధాన్యానికి రైస్ మిల్లర్లు ధర తక్కువ ఇస్తున్నారని ఫిర్యాదు చేయడంతోమిర్యాలగూడ నియోజకవర్గంలో పలు రైస్ మిల్లులను గురువారం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సందర్శించి రైతులతో కలిసి మాట్లాడి ధాన్యం పరిశీలించారు.అనంతరం రైతులకు తగిన గిట్టుబాటు ధర ఇవ్వాలని రైస్ మిల్లర్స్ యాజమాన్యాలకు సూచించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పి. శ్రీనివాస్, దిలవర్ పూర్ సర్పంచ్ సిద్దునాయక్ లున్నారు.

# ప్రజా ప్రభుత్వంలో పేదల సొంత ఇంటి కల సాకారం





**మిర్యాలగూడ, ఏప్రిల్ 2:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ మండలం చింతపెల్లి గ్రామపంచాయతీ నందు నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ లు లబ్దిదారుల కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల సొంత ఇంటికలను నెరవేర్చిన ప్రజా ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే బిఎల్ఆర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా చింతపల్లి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో నిరుపేదల సొంత ఇంటి కలలు నెరవేరుస్తూ కుటుంబాలలో ఆనందాలు చూస్తుంటే ప్రజా ప్రభుత్వంలో భాగస్వామిని అయినందుకు గర్వంగా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూనే నిరుపేదల సంక్షేమం కోసం సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక వినూత్న సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. ప్రజా ప్రభుత్వానికి పేద ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని అనునిత్యం మీకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ శంకర్ నాయక్, వార్డ్ మెంబర్స్, కాంగ్రెస్ నాయకులు బసవయ్య గౌడ్, శంకర్ నాయక్, నాయకులు, మాజీ సర్పంచు డి. ప్రభాకర్ రెడ్డి, ఎంపీడిఓ ఎం. శేషగిరిశర్మ, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వేములపల్లి మండల కేంద్రంలోని వెలుగు ఆఫీస్ కు తాళం వేసి నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

### వివో ఏ సరితకు కొమ్ముకాస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. మహిళా సంఘం లీడర్లు

**వేములపల్లి ప్రభాత సూర్య న్యూస్ ఏప్రిల్ 2 :** లక్ష్మీదేవి గూడెం వివో ఏ కు కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని లక్ష్మీదేవి గూడెం మహిళా సంఘం లీడర్లు పై అధికారులను కోరారు. గురువారం మండల కేంద్రంలోని వెలుగు ఆఫీస్ కు తాళం వేసి అధికారులు నిర్బంధించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు నెలల సంధి అవినీతికి పాల్పడుతున్న ముత్యాల సరిత వివో ఏ ను తొలగించాలని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా మా గోడును వినకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ని కలవడానికి మేము వెళ్తే లీడర్లు లేకుండానే వివోఏగా సరితను ఎన్నుకున్నట్లు తీర్మానాన్ని రూపొందించారు. అధికార పార్టీకి చెందిన సరితకు స్థానిక సర్పంచ్ భరతు వెలుగు ఎంప్లాయ్ సిసి గోపి అండగా ఉంటూ మహిళా సంఘాలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఎంపీడీవో జితేందర్ రెడ్డి వచ్చి మహిళలకు వచ్చే సోమవారం రోజున మహిళా సంఘాలకు మీటింగ్ పెట్టి ఓటింగ్ పద్ధతిలోనే వివోఏను తొలగించి తీర్మానం చేస్తారని సర్ది చెప్పడంతో తాళం తీశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం లీడర్లు సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలు ఉపసంహరించాలి



**ఆలేరు, ఏప్రిల్ 2,ప్రభాత సూర్య:** గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ డిమాండ్ చేశారు. గురువారం ఆలేరు మండలంలోని ఉపాధి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవోకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే విధంగా కేంద్రం కొత్త నిబంధనలు తీసుకువచ్చిందని విమర్శించారు. ముఖ్యంగా ఫోటో క్యాప్చర్ విధానం కూలీలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందన్నారు. ఐరిస్/ఫోటోలు సరిగా నమోదు కాకపోవడంతో చేసిన పనికి వేతనాలు అందకపోతున్నాయని, సాంకేతిక సమస్యల వల్ల కూలీలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ నిధులను కూడా కేంద్రం తగ్గించిందని ఆరోపించారు. గతంలో 90 శాతం నిధులు ఇస్తుండగా ప్రస్తుతం 60 శాతానికి తగ్గించి, రాష్ట్రంపై 40 శాతం భారం మోపిందని తెలిపారు. ఇది గ్రామీణ పేదల జీవనాధారాన్ని దెబ్బతీసే చర్య అని అన్నారు. పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకొని కనీస వేతనం రోజుకు రూ.600 ఇవ్వాలని, ప్రతి కూలికి సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

### మునుగోడులో గ్రామ సభ





**మునుగోడు, ఏప్రిల్ 02(ప్రభాత సూర్య):** గ్రామాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అని నల్లగొండ డి పిఓ శంకర్ నాయక్ అన్నారు.. గురువారం మునుగోడు గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ పాలకూరి రమాదేవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు..వివిధ శాఖల అధికారులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు.. అర్హులైన వారికి పథకాలు అందడం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.. ప్రతి ఒక్కరు సమస్యలను దరఖాస్తు రూపంలో అందజేయాలని సూచించారు...పలువురు వార్డు సభ్యులు గ్రామ అభివృద్ధికి కావాల్సిన సదుపాయాల గూర్చి మాట్లాడి జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీడీవో యుగంధర్ రెడ్డి సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# అమరవీరుల ఆశయాల సాధనకు బలమైన విప్లవోద్యమాన్ని నిర్మిద్దాం...

## సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్





**ఆలేరు ఏప్రిల్ 2 ప్రభాత సూర్య:** కామ్రేడ్ ఇరుగదిండ్ల బిక్షమన్న కు ఘనంగా నివాళులర్పించారు. దోపిడీ,పీడనలు, అసమానతలు లేని నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం కోసం పోరాడి అమరులైన అన్నలు,అక్కలకు నిండుగా విప్లవ జోహార్లు అర్పించడమంటే వారి విప్లవ ఆశయ సాధనకు బలమైన విప్లవోద్యమాన్ని నిర్మించడమేనని,వారి పోరాట త్యాగాలను,విప్లవ మార్గాన్ని సజీవంగా నిలపడమేనని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు. గురువారం నాడు ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో కామ్రేడ్ ఇరగ దిండ్ల బిక్షమన్న 19వ వర్ధంతి సభను పురస్కరించుకొని ఆయన స్మారక స్తూపం వద్ద ఏ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర అద్యక్షులు మామిడాల బిక్ష పతి పూలమాలలు వేయగా, ఇరుగదిండ్ల రాములు స్మారక స్థూపం వద్ద, ఇరుగదిండ్ల వెంకటేష్ లు బస్టాండ్ సెంటర్ లో పార్టీ దిమ్మెలపై ఎర్రజెండాలను ఎగురవేశారు.కామ్రేడ్ ఇరుగదిండ్ల భిక్షమన్న సహచరి ఎల్లమ్మ,కుటుంబ సభ్యులు ఉపేంద్ర,హేమలతతో పాటు పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘనంగా విప్లవ జోహార్లు తెలిపారు. అనంతరం జరిగిన వర్ధంతి సభ లో జనార్ధన్ మాట్లాడుతూ, కామ్రేడ్ ఇరగ దిండ్ల బిక్షమన్న సీపీఐ ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ, అఖిల భారత రైతు.కూలీ సంఘం కార్యకలాపాలలో దృఢంగా,గుండె నిబ్బరంతో పార్టీ జెండాను భుజాన వేసుకొని విప్లవోద్యమ నిర్మాణంలో తన క్రియాశీలతను పోషించాడని, శత్రుమూకల కల పట్ల జాగరూకతతో ఉంటూ, ప్రజా కంతకులను ప్రజల నుండి వేరు చేయాడానికి ధైర్యంగా నిలబడ్డాడని అందుకు కామ్రేడ్ ఇరగ దిండ్ల బిక్షమన్నను ప్రజలు ఆయన గుండె ధైర్యాన్ని చూసి గుండెకాయల బిక్షపతి అని పిలుచుకున్నారని అన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ముఖ్యమైనవి అమలు చేయకుండా కుంటుతూ, గెంటుతూ పాలనను కొనసాగిస్తున్న స్థితి ఏర్పడిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అద్యక్షులు కల్లెపు అడివయ్య,ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు చిర బోయిన రాజయ్య,పీ ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆర్.సీత,నాయకులు బర్మ బాబు,చిర బోయిన కొమురయ్య,గడ్డం మంకయ్య,తమ్మడి అంజయ్య, వంగాల మధుసూదన్ రెడ్డి, యెలగందుల సిద్దులు, గాజుల వెంకటేష్, యెర్రంబెల్లి ఐలయ్య, కల్లెపు చంద్రయ్య, దార యాదగిరి, సుంచు రాములు,కడకంచి సత్తయ్య,నల్ల నర్సింగరావు, కొత్తపేట వీరమల్లు,కడకంచి రమేష్,నమిలే స్వామి,కడకంచి అంజయ్య, ఊరడి రామ చంద్రు,ఓరుగంటి మైసయ్య, కడకంచి మధు, వడ్డేపల్లి భూపాల్,ఇరుగదిండ్ల అభి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక



**చండూరు ప్రభాత సూర్య:** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక సమస్యలు పందుల బెడదా తీరుస్తా మున్సిపల్ చచేర్మెన్ డాక్టరు కోడి శ్రీనివావాసులు.......(99 రోజుల కార్యాచరణ)"లో భాగంగా వార్డ్ సభ కార్యక్రమాన్ని, గురువారం నాడు శీలా అనసూయ శంకర్ రావ్ గార్డెన్స్ చండూరు మరియు అంగడిపేట వార్డ్ ఆఫీస్ వద్ద విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, వైసు చైర్మన్, బుతురాజు దశరథ వార్డ్ కౌన్సిలర్లు మరియు మునిసిపాల్ అధికారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే అటవీ శాఖ, విద్యుత్ శాఖ, వ్యవసాయ శాఖ, రెవిన్యూ శాఖ, పోలీస్ శాఖ, సాంఘిక సక్షేమ శాఖ ఆరోగ్య ఌ విద్య శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

**వార్డ్ సభ ముఖ్య ఉద్దేశాలు:**

- ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం.
- ప్రజల సమస్యలను నేరుగా వినడం మరియు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం.
- అభివృద్ధి కార్యక్రమాలపై పారదర్శకత కల్పించడం.

చర్చించిన ముఖ్య అంశాలు:


- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, మౌలిక వసతుల అభివృద్ధి.
- డ్రైనేజ్, రోడ్లు, వీధి దీపాలు వంటి సమస్యలపై చర్చ.
- పింఛన్లు, సంక్షేమ పథకాల అమలు పరిస్థితి
- పన్నుల చెల్లింపుపై అవగాహన
- చండూరు మునిసిపాలిటి పరిధిలో అమలవుతున్న పలు ప్రభుత్వ పథకాల అమలు పెంపొందించారు.
- ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యులు అవ్వాలని తెలియజేశారు.
- లబ్దిదారుల అభిప్రాయాలను సేకరించారు.

**అధికారుల సూచనలు ఌ ప్రసంగాలు:**

- ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ జెండర్ ఈక్వాలిటీ (లింగ సమానత్వం) ప్రాముఖ్యతను వివరించారు. చిన్నప్పటి నుంచే పిల్లల్లో లింగ సమానత్వ భావన పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆమె ప్రత్యేకంగా నొక్కిచెప్పారు.
- చైర్‌పర్సన్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. పట్టణంలో పందుల బెడదను పూర్తిగా నివారించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణాన్ని స్వచ్ఛమైన నగరంగా తీర్చిదిద్దేందుకు కంకణబద్ధులమై ఉన్నామని, ఆ దిశగా సమగ్ర కార్యాచరణ చేపడుతున్నామని వెల్లడించారు. అలాగే చండూరు మున్సిపాలిటి అభివృద్ధినే ధ్యేయంగా తీసుకుని ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.
- కమిషనర్ ఎల్ మల్లేశం మాట్లాడుతూ చండూరు మున్సిపాలిటి పరిధిలో అమలు అవుతున్న వివిధ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి సమగ్రంగా వివరించారు. చండూరు మున్సిపాలిటి సాధిస్తున్న పురోగతిని, భవిష్యత్ అభివృద్ధి పనుల గురించి తెలియజేయడమైనది. .
- సీఐ ఆదిరెడ్డి గారు మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, అలాగే మైనర్లు వాహనాలు నడపకూడదని స్పష్టంగా సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు తెలియజేశారు.
- అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, సాధ్యమైనంతవరకు పూర్తిగా మానేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు.
- చేనేత జౌళి శాఖ అధికారులు ఏ.డి. ద్వారక, గోపాల్ లు మాట్లాడుతూ చండూరు మున్సిపాలిటీ నందు 120 మందికి చేనేత కార్మికులకు 98 లక్షల రూపాయలు రుణమాఫీ అయిందని తెలుపుతూ అట్టీ డమ్మీ చెక్ ని చేనేత కార్మికులకు అందించారు.
- సోషల్ వెల్ఫేర్ శాఖ నుంచి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతి, భోజనం, విద్యా సౌకర్యాలు గురించి వివరించారు. అర్హత కలిగిన పిల్లలను సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.
- ప్రజలు తమ వార్డులకు సంబంధించిన సమస్యలను వివరంగా తెలియజేశారు. అధికారులు సంబంధిత శాఖల ద్వారా వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు ప్రజల సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.
- ఇట్టి కార్యక్రములో RDO చండూరు శ్రీదేవి గారు, చైర్మన్ కోడి శ్రీనివాసులు, మునిసిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం, CI ఆది రెడ్డి, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు తెలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, భుషిపాక వాసు, సామ సుజాత యాదవ రెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మ వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్, I/c మేనేజర్ అరుణ, వార్డ్ ఆఫీసర్ సాయి రామ్, శ్రీరాములు, అరవింద్ రెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మార్కండేయ నగర్ హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా వీరాంజనేయ స్వామి పల్లకి సేవ -- భక్తులతో కళకళలాడిన కాలనీ





**గండిపేట్ : సూర్యా ప్రతినిధి:** కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ కాలనీలో ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, అలంకరణలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడింది. సాయంత్రం దేవాలయం నుండి ప్రారంభమైన పల్లకి సేవ కార్యక్రమం కాలనీలోని ప్రధాన వీధుల గుండా ఘనంగా నిర్వహించారు. పల్లకిలో విరాజిల్లిన వీరాంజనేయ స్వామిని దర్శించుకోవడానికి భక్తులు భారీగా తరలివచ్చారు. శోభాయాత్రలో భజనలు, మంగళ వాయిద్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా చిన్నారులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని భక్తి భావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమం మొత్తం భక్తి పరవశంలో సాగి కాలనీ అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. దేవాలయ కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగా, భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షులు గద్దె కృష్ణ, పగిడిమర్రి సూర్యనారాయణ, గద్దె యాదగిరి, కోట శ్యామ్ కుమార్, తిరుర్ నగర్ గోపాల్, కైరం కొండ శంకర్, నరసింహా, కోట పవన్ కుమార్, మధుగౌడ్, యాదగిరి భాస్కర్, ఉడుత సురేష్, అరుణ్, ఆలయ పంతులు మహేష్, బనానోల శివ, రావుల నవీన్, సంతోష్, దినేష్,కృష్ణ,చంద్రయ్య, ప్రవీణ్, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు....



## అభివృద్ధి ప్రధాన ధ్యేయం : సర్పంచ్ రమాదేవి

**మునుగోడు,ఏప్రిల్ 02(ప్రభాత సూర్య ):** మునుగోడు గ్రామ పంచాయతీ అభివృద్దే ప్రధాన ధ్యేయం అని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ అన్నారు..గ్రామ పంచాయతీ పరిధిలోని 7వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు వార్డు సభ్యులు బీమనపల్లి పవిత్ర కిరణ్ లతో కలిసి పనులను ప్రారంభించారు.ప్రతి వార్డులో సమస్యలు లేకుండా చూస్తామన్నారు.సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి.వార్డు సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఈసీఈలో శివప్రసాద్ కు పీహెచ్.డీ



**పటాన్చెరు, ఏప్రిల్ 2,ప్రభాత సూర్య :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) పరిశోధక విద్యార్థి, గీతం అధ్యాపకుడు వి.శివప్రసాద్ నాయక్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సబ్-6 గిగాహెర్ట్జ్ అనువర్తనాల కోసం సూక్ష్మ, సబ్ స్ట్రేట్-సమాకలిత తరంగమార్గ-ఆధారిత వీ×మీా యాంటెన్నాల నూతన రూపకల్పన, అమలు'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఈఈసీఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కె.మంజునాథాచారి గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ అధ్యయనం సబ్-6 గిగాహెర్ట్జ్ 5జీ అనువర్తనాల కోసం అధిక పనితీరు గల, సూక్ష్మీకరించిన యాంటెనాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టినట్టు తెలిపారు. సబ్ స్ట్రేట్ ఇంటిగ్రేటెడ్ వేవ్ గైడ్ (ఎస్ఐడబ్ల్యూ) సాంకేతికత, హాఫ్-మోడ్ (హెచ్ఎంఎస్ఐడబ్ల్యూ), క్వార్టర్-మోడ్ (క్యూఎంఎస్ఐడబ్ల్యూ) వంటి వినూత్న పద్ధతులను ఉపయోగించుకోవడం ద్వారా, గెయిన్, బ్యాండ్ విడ్త్ లో రాజీ పడకుండా యాంటెనా పరిణామాన్ని తగ్గించడం ఈ పరిశోధన లక్షమన్నారు. ప్రతిపాదిత మల్టీ-పోర్ట్ వీ×మీా యాంటెనాలు మల్టీ-బ్యాండ్ ఆపరేషన్లకు మద్దతిస్తాయని, అధిక వృద్ధి, విస్తృత బ్యాండ్ విడ్త్, బలమైన పోర్ట్ ఐసోలేషన్, అధిక వైవిధ్యం, చాలా తక్కువ ఎన్వలప్ కోరిలేషన్ తో సహా అద్భుతమైన పనితీరును కనబరుస్తాయని తెలిపారు.మూడు అంతర్జాతీయ జర్నల్స్ లో పరిశోధనా పత్రాలను ప్రచురించడంతో పాటు, స్కోపస్ ఇండెక్స్ చేసిన ఏడు సమావేశ పత్రాలు, ఒక అంతర్జాతీయ సదస్సులో ఉత్తమ పత్ర పురస్కారాలను డాక్టర్ శివప్రసాద్ అందుకున్నట్టు వివరించారు.డాక్టర్ శివప్రసాద్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ మాధవి తాతినేనిలతో పాటు, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా వీర హనుమాన్ జన్మస్థవ వేడుకలు

### హిందు వాహిని ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**పెబ్బేరు ఏప్రిల్ 02 ప్రభాత సూర్య :** హనుమాన్ బజరంగ్ దళ్, హిందూ వాహిని ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా పెబ్బేరు మున్సిపాలిటీ మిట్ట శ్రీ శ్రీ ఆంజనేయస్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి బైక్ ర్యాలీ. వీధులలో నిర్వహించారు సాయంకాలం శోభయాత్రను. అంగరంగ వైభవంగా నిర్వహించారు. హిందూ వాహిని సభ్యులు మాట్లాడుతూ హనుమంతుని పేరుతో 1984లో రామరథయాత్రకు రక్షణగా బజరంగ్‌దళ్ సంస్థను ఏర్పాటు చేశారని అన్నారు.ఆనాటి నుంచి నేటి వరకు హిందూ సమాజం కోసం పని చేస్తున్నదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో హిందు వాహిని సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ చౌరస్తాలో గడ్డి ట్రాక్టర్ పల్టీ

**మర్రిగూడ ఏప్రిల్ 2 ప్రభాత సూర్య :** మర్రిగూడ మండలంలో గురువారం మధ్యాహ్నం మండల కేంద్రంలోని మర్రిగూడ చౌరస్తా లో కంగల్ నుండి గడ్డిలోడుతో వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ మూలమలుపు వద్ద అతివేగంగా నడపడంతో పల్టీ కొట్టింది, దీనితో అటుగా వెళుతున్న కొండూరు గ్రామానికి చెందిన జెసిబి యజమాని కృష్ణ పై గడ్డి కట్టల పడి చేతులకు కాళ్లకు గాయాలు ఏర్పడ్డాయి, వెంటనే స్థానికులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు, ట్రాక్టర్ డ్రైవర్ పోలీసులు అదుపులోకి తీసుకున్న



# బాలానగర్ లో అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి విజయోత్సవ ర్యాలీ

### ఆంజనేయుడిని నమ్మినవారికి విజయం వెన్నంటే ఉంటుంది.. హిందూ సేవా సంఘం అధ్యక్షుడు ప్రమోద్ మోదీ

**బాలానగర్, ఏప్రిల్ 02 (ప్రభాత సూర్య) :** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గంలో వాడవాడలా హనుమాన్ జయంతి వేడుకలు, ద్విచక్ర వాహనాల ర్యాలీలు అంగరంగ వైభవంగా జరిగాయి. ర్యాలీలో భాగంగా బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా వద్ద జగద్గిరిగుట్ట హనుమాన్ ఆలయం హిందూ సేవా సంఘం అధ్యక్షుడు ప్రమోద్ మోదీ ఆధ్వర్యంలో వేలాది ద్విచక్ర వాహనాలతో ఆంజనేయ స్వామి విజయోత్సరాలిని ఘనంగా నిర్వహించారు. ఈ విజయోత్సవ ర్యాలీకి కూకట్ పల్లి జోన్ డిసిపి రితి రాజ్, ఏసీపీ నరేష్ రెడ్డి, సిఐ నరసింహారాజులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ విజయోత్సవ ర్యాలీ బాలానగర్ రాజు కాలనీ, నవజీవన్ నగర్, ఫతే నగర్, బాలానగర్ ఎక్స్ రోడ్, ఐడీపీఎల్ కాలనీ, గాంధీనగర్ వరకు ఈ ర్యాలీని వేలాది ద్విచక్ర వాహనాలతో నిర్వహించారు. ర్యాలీలో జై శ్రీరామ్ జై హనుమాన్ అంటూ నినాదాలతో బైక్ ర్యాలీని



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంతారావు, రాజ్‌కుమార్ సింగ్, విష్ణు బంగర్వాల్, డా. సందీప్ భాయ్, ప్రమోద్ శర్మ, ముఖేష్ సింగ్, అజయ్, సునీల్, బల్బీర్ వాలియా, మనోజ్ శర్మ, ప్రిన్స్, కమల్, వికాస్, ప్రవేశ్, లాలన్ భాయ్, సోను తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి సాధించడమే సర్దార్ సర్వాయి పాపన్నకు అసలైన నివాళి

### బీసీ యువత సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధన కోసం కృషి చేయాలి..

### బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్

**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (ఏప్రిల్ 02)ప్రతినిధి :** తొలి బహుజన విప్లవ వీరుడు, అణగారిన వర్గాల కోసం మొగల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న 316వ వర్ధంతి సందర్భంగా స్థానిక మిర్యాలగూడ పట్టణంలో బీసీ బాలుర వసతి గృహంలో గురువారం రోజున పాపన్న చిత్రపటానికి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న వరంగల్ జిల్లాలో సామాన్య గౌడ కులంలో జన్మించి 18వ శతాబ్దంలోనే కల్లు గీస్తే ఏమొస్తది కొడితే గోల్కొండ కోటను కొట్టాలి అనే నినాదంతో తన చుట్టూ ఉన్న కులాలను కలుపుకొని మొగల్ సామ్రాజ్యంపై దండెత్తి మొగలాయి సామ్రాజ్యాన్ని ఆక్రమించిన పోరాటయోధుడు పాపన్న అని బీసీ



యువత పాపన్న ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరవై శాతం జనాభా ఉన్న బీసీలకు ముఖ్యమంత్రి పదవి సాధిస్తేనే సర్దార్ సర్వాయి పాపన్న గారికి నిజమైన నివాళి అని అన్నారు. పాపన్న ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని, రాజ్యాధికారం సాధించాలంటే కుట్రలకు బలి కావద్దని,అందరం ఏకతాటి మీద ఉంటేనే తెలంగాణ రాష్ట్రంలో,దేశంలో అయినా రాజ్యాధికారం సాధించగలుగుతామని అందరం కలిసి గా పోరాటాలు చేసి బహుజన రాజ్యాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో :: సాయి, శివ, సాయి చరణ్,నవీన్, జీవన్, మహేందర్,చరణ్, అజయ్, రాము,లక్ష్మణ్,రవీందర్,గణేష్, గోపి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం ప్రజా పాలన సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన గ్రామ సభలు

### జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



**పెబ్బేరు ఏప్రిల్ 02 ప్రభాత సూర్య :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు గ్రామసభలు కీలక వేదికలుగా మారుతున్నాయని గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక గ్రామసభలో సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం గ్రామస్థాయిలో కార్యక్రమాలను చేపడుతోందని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పేర్కొన్నారు. పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ అరుణమ్మ అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక గ్రామసభలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొనసాగుతున్నట్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తో పాటు ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్నట్లు వివరించారు. ఇంకా చేపట్టాల్సిన పనులపై చర్చించుకోవడానికి ప్రభుత్వం గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొని గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం త్వరలో ప్రతి పేద కుటుంబానికి 5 లక్షల ఇందిరమ్మ జీవిత బీమా కల్పించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎంపీఓ రోజా రెడ్డి, గ్రామ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



## పేదవారికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం ,ఏప్రిల్ 02, (ప్రభాత సూర్య):** గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకే తమ మొదటి ప్రాధాన్యతని, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రధాన లక్ష్యమని సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అన్నారు.గురువారం నారాయణపురం మండల కేంద్రంలో రైతు వేదికలో "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక"99 లో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి జయశ్రీ వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు హాజరై మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామ ప్రజలతో చర్చించారు. అర్హులైన ప్రతి పేదవారికి పథకాలు అందే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. నారాయణపురం గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం మార్గాలవుతాయని సూచించారు.అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై ప్రజలతో చర్చ నిర్వహించి లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించారు. ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, గృహ జ్యోతి, ఆసరా పెన్షన్, కల్యాణ లక్ష్మి,షాది ముబారక్,మహిళా శక్తి,రైతు భరోసా, మహిళా సంఘాల వడ్డీ రుణాలు ఆయా సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డు సభ్యులు సూర పెల్లి వెంకటేష్, మందుగుల బాలకృష్ణ,పందుల యాదగిరి గౌడ్, సభావత్ రఘు, పట్నం బాలకృష్ణ, సింగం బిక్షపతి, కట్ల వనజ భాస్కరాచారి, నీళ్ల అనిత శంకర్, చింతల శైలజ సత్యనారాయణ, సింగపంగా ప్రశాంతి రమేష్, ఎండి హలీమా యూసుఫ్, గ్రామ కార్యదర్శి, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.